నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ ఆదివారం 12-09-2021 సంపుటి : 17 సంచిక : 136 పేజీలు : 12 రూ॥ 5.00


## నేడే నీట్ పరీక్ష



2లో..

## అధికారికంగా ఐలమ్మ జయంతి,వర్ధంతి



2లో..

# దళిత బంధుతో బతుకు బాటలు

- దళితుల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం
- దళిత బంధు ఒక ధైర్యం...ఒక భరోసా!
- స్వయం సమృద్ధికి ప్రభుత్వ పెట్టుబడి...
- భవిష్యత్తుకు బాటలు వేయనున్న బంధు
- ప్రతిపక్షాల ఉచ్చులో అధికార పార్టీ నాయకులు పడొద్దని పార్టీ సూచన..?
- అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పలేని వారి మాటలు నమ్మేనా..?
- అధికారంలో ఉన్నప్పుడే అమలు చేస్తున్న సిఎం కేసిఆర్.
- దళితుల కుటుంబాల్లో వెలుగులు ఖాయం...వారి జీవితాలు సంతోషమయం.








చీఫ్ ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావు

(మార్క్ విశ్లేషణ)

8297779999,9908658888


**హైదరాబాద్,నేటిధాత్రి:** దళిత బంధు ఆచరణాత్మకత.. సమాజ నిర్మాణాత్మక. దళితులు జీవితాలత్లో వెలుగుల వేడుక. సామాజిక మార్పుకు నాంది ప్రస్తావన. అవును. పైకి ఎంత మంది ఎన్ని మాటలు చెబుతున్నప్పటికీ అందరికీ తెలుసు దళితబంధు ఒక అద్భుతమైన ప్రయోగమని. దళితుల జీవితాల్లో వెలుగునింపే కార్యక్రమని. కాని దాన్ని వివాదం చేయడం ప్రతిపక్షాలకు తప్పదు. అందుకే మాకు కావాలి, మాకు కావాలని ప్రజల చేత అనిపిస్తున్నారు. ప్రభుత్వానికి పరోక్షంగా ప్రచారం కూడా కల్పిస్తున్నారు. మాటలు అందరూ చెబుతారు. ఆచరణాత్మకవాదులు మాత్రం కొందరే వుంటారు. అలాంటి వారిలో ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యుడు. ప్రధముడు. అని చెప్పకతప్పదు. ఎవరైనా సరే వారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించాల్సిన తరుణమిది. నిజంగా తెలంగాణ రాకపోతే తెలంగాణలో ఈ కరంటు వెలుగులు వుండేవా? ఎవరికి వారు ప్రశ్నించుకోండి? తెలంగాణలో బొగ్గును తీసుకెళ్లి విజయవాడలో విద్యుత్ ఉత్పత్తి చేసుకొని, తెలంగాణకు కరంటు కోతలు, ఆంధ్రకు వెలుగులు నింపుకున్న రోజులు తెలియందా? కాకపోతే తెలంగాణలో బోర్లు ఎక్కువ. అంటూ ఉచిత విద్యుత్ పేరుతో తెలం గాణ నదీ వనరుల నీటి చుక్కలు తెలం గాణకు అందకుండా చేసిన వాళు ఎవరు? ఎప్పుడో ముప్పై ఏళ్ల క్రితం అలుగులు పారిన చెరువులు ఇంత కాలానికి ఎలా పరవళ్లు తొక్కుతున్నాయి. నీటిజాడలు ఎలా మురిసిపోతున్నాయి. జలజలంటూ కదం తొక్కుతున్నాయి. ఎక్కడ చూసినా పసిడి సిరులు ఎలా పండుతున్నాయి. ఇవన్నీ నిన్నటి తరానికి మాత్రమే తెలుసు. అందుకే ఆ జనమంతా తెరాస వైపు నిలుస్తున్నారు. ఆ అనుభవాలు తెలియని నేటి తరాన్ని ఏమార్చే ప్రయత్నం ప్రతిపక్షాలు చేస్తున్నాయి. అందుకే ఓసారి తెలంగాణ ఆవిష్కరణలో వున్న సత్యాలు తెలుసుకునే ప్రయత్నం అందరూ చేయాలి. విపరీతాలు, వివాదాలు ముదిరిన వేళ కొందరు విచక్షణ కోల్పోతారు. ప్రతిపక్షం కూడా అలాగే వుంది. పదేపదే కూలిపోవడమే దాని పని. ప్రభుత్వం చేస్తున్న మంచిపనులు చూడడానికి ఎప్పుడూ సిద్ధంగా వుండవు. ప్రజలు బాగుపడుతున్నారన్నదానికన్నా, తమకు అధికారం దూరమైందన్న బాధలోనే ఎక్కువగా వున్నారు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచే సమయం ఆసన్నమైంది. మళ్లీ అదే వచ్చే ఎన్నికల్లోనూ కారుదే విజయమైతే, ఇక ప్రతిపక్షాలకు కాలగర్భమే మిగిలేది. అందుకే ప్రపంచంలో ఎవరూ ఊహించని, ఆచరించని, అమలు చేయని, దళిత బంధు పథకం అనగానే ఎక్కడలేని ఆందోళన వారిలో వ్యక్తమౌతోంది. ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నట్లు వారంతా ఆగమాగమౌతున్నారు. గతంలో డెబ్బై ఏళ్ల ప్రజాసామ్యంలో ఏనాడు కనీస ఆలోచన చేయని పార్టీలకు ఇప్పుడు దళిత బంధు తలనొప్పిగా మారింది. గాయిగత్తర చేస్తున్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమౌతున్నాయి.కాని వారి జెండాలు వేరు. ఎజెండాలు వేరు. ఇది తెరాసకు ఎప్పటికీ మేలే. జనం మూడును మరల్చేందుకు తెగ

2లో..

## మాట ఇచ్చామంటే తప్పేది లేదు



- కేసీఆర్ ఆటోనగర్‌లో 347 కుటుంబాలకు ప్లాట్లు కేటాయింపు
- ఆటోనగర్ నిర్మాణానికి 3 కోట్లు మంజూరు
- ఆటో నగర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు హరిష్‌రావు,గంగుల

**కరీంనగర్,నేటిధాత్రి:** హుజూరాబాద్ నియోజకవర్గంలో కేసీఆర్ ఆటోనగర్‌కు మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ ఆటోనగర్‌లో 347 కుటుంబాలకు ప్లాట్లు కేటాయించి, శాశ్వత వర్క్ షెడ్లు కట్టిస్తామన్నారు. లబ్దిదారులు అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.. ఈ వర్క్ షెడ్లు మీకు శాశ్వత ఆస్తిగా ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. టీఎస్ఐఐసీ ద్వారా ఆటోనగర్ నిర్మాణం కోసం రూ. 3 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. హుజురాబాద్‌లోని మెకానిక్‌లం దరూ ఇక్కడే ఉండేలా చూసుకుంటే.. అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది అని మంత్రి పేర్కొన్నారు. గతంలో తాము ఆటోనగర్ ఏర్పాటుకు హామీ ఇచ్చినప్పుడు మీకందరికి అనుమానం ఉండేది. కానీ ఇంత వేగంగా ఆటోనగర్ ఏర్పాటు అవుతుందా? అనే ప్రశ్న మీలో వచ్చి ఉండొచ్చు. తమకు చెప్పింది చెప్పినట్లు చేసుడే తప్పు.. మాట తప్పడం తమకు తెలియదన్నారు. రేపురా.. మాపురా అనే ఉద్దెర బేరాలు తమ దగ్గర ఉండవు అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## 9/11 ఘటన మానవత్వంపై జరిగిన దాడి

- విలువల పెంపుతోనే మారణహోమాల్ని అరికట్టగలం
- అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ భవన్ ప్రారంభంలో మోదీ వ్యాఖ్యలు



2లో..

**దేస్క్,నేటిధాత్రి:** అమెరికాలోని ప్రపంచ వాణిజ్య సంస్థ భవంతులపై ఉగ్రదాడి జరిగి 20 ఏళ్లు అయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 9/11 ఘటనను మానవత్వంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మనుషుల్లో మానవతా విలువల్ని పెంపొందించడం ద్వారానే ఇలాంటి మారణ హోమాల్ని అరికట్టగలమని అభిప్రాయ పడ్డారు. అహ్మదాబాద్‌లో

## టెక్నాలజీకి తలమానికంగా తెలంగాణ



**హైదరాబాద్,నేటిధాత్రి:** దేశంలోనే తొలిసారిగా డ్రోన్ల ద్వారా మం దులు సరఫరా చేస్తున్నామని, ఈరో జు చారిత్రాత్మక దినమని మంత్రి కేటీఆర్ అన్నారు. సాంకేతిక వినియోగంపై సీఎం కేసీఆర్ ఆరా తీస్తా రని, సామాన్యుడికి ఉపయోగంలేని సాంకేతికత వ్యర్థమని చెబుతా రన్నారు. వికారాబాద్‌లో 'మెడిసిన్ ఫ్రం స్కై' ప్రాజెక్టును మంత్రి కేటీఆర్‌తో కలిసి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమర్జింగ్ టెక్నాలజీని ఎంతో ప్రోత్సహిస్తు న్నామని చెప్పారు. అధునాత టెక్నా లజీతో మందులను సరఫరా చేస్తు న్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డ్రోన్ల ద్వారా మందులు, రక్తం సరఫరా చేయవచ్చని వెల్లడించారు. ఆరోగ్య రంగంలోనే కాదు, అనేక రంగాల్లో డ్రోన్ వాడొచ్చని తెలిపారు.

### ఎమర్జింగ్ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాం: మంత్రి కేటీఆర్

మహిళల భద్రత కోసం కూడా డ్రోన్లను వాడుతున్నామని, అమ్మాయిలను వేధించే వాళ్లు డ్రోన్ చప్పుళ్లకే భయపడతారని వెల్లడించారు. మైనింగ్ లాంటి అక్రమాలకు పాల్పడే ప్రాంతాలను కట్టడి

2లో..

# బర్డ్స్ ఇన్ ప్యారడైజ్ బడా మోసం?









- నెస్ట్ మేకర్లుగా ప్రచారం
- ఏదుల నాగులపల్లిలో ఎలిగేన్స్ బిల్డర్స్ ఎగనామం?
- అక్కడసలు భూమే లేదట..కొన్నది గజం లేదు?
- అంతా ఊహల ప్రపంచం..రియలెస్టేట్ కొత్త మోసం!
- అడ్వాన్స్ ఐదు లక్షలు...ఆపై యాభై లక్షలు?
- సాఫ్ట్‌వేర్ కంపనీలు, ఉద్యోగులే టార్గెట్?
- వాట్సాప్ గ్రూపులే ప్రచారానికి కొత్త వేదికలు
- బైటివారికి తెలియకుండా కొత్త తరహా రహస్య మోసం!

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఈ జగమే మాయ అనుకున్నారో ఏమో! ఈ గజమే మాయ, ఆ జాగే మాయా, ఇండ్లే మాయ అని చూపించనున్నారు. కొత్త తరహా రియలెస్టేట్ మొదలు పెట్టారు. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం..పాత సామెత. అక్కడేమీ లేదు. అయినా మీరు కొనండి. సొంతింటి కల నెరవేర్చుకోండి. కొత్త సామెత. స్థలం లేదు. కొన్నది లేదు. కొంత కొన్నాం. డబ్బులు కొంత డబ్బులు పెడితే మరింతకొంటాం. మీకు తక్కువ ధరకే ప్లాట్లు ఇస్తాం. తర్వాత అమ్ముకున్నా అంతకు పదింతలు వచ్చేలా మేమే అమ్మిపెడతాం. ముందు ఐదు లక్షలు ఇవ్వండి. ఓ నలభై ఐదు రోజుల్లో మొత్తం చెల్లించండి. పబ్లిసిటీ కోసం చేయించిన చార్టులోని స్థలం మీదే. అక్కడ కట్టే అప్పార్టుమెంటులో ఆ ప్లాటు మీదే. వినడానికి ఎంత అందంగా వుంది. మాటలతో ఆకాశానికి నిచ్చెన వేసేవారు, చంద్రమం డలం మీద స్థలం అమ్ముతామని చెప్పే మాటలు ఎలా వుంటాయో?

2లో..

## బొంతు వారి భూ లీలలు?



- అసైన్డ్ కబ్జాలో కార్పొరేటర్?
- నిన్నటి దాక ఆయన!
- ఇప్పుడు ఆమె!
- ఆస్థుల సంపాదనలో దంపతుల పోటీ!
- రెండు వేల గజాలలో అపార్టుమెంటు?
- అనుమతులిచ్చిన అధికారులపై చర్యలకు పేరుగుతున్న డిమాండ్!
- త్వరలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన!
- ఎవరూ ప్లాట్లు కొనొద్దని బహుజన సంఘాల హెచ్చరిక?
- చెప్పిన తర్వాత కూడా కొంటే నష్టపోతారని బహుజన సంఘాల సూచన?
- కూల్చుతారా? అర్హులకు అప్పగిస్తారా? ప్రభుత్వానికి ప్రశ్న.
- అక్రమాల అరోపణలతో పార్టీని నిండా ముంచుతున్న దంపతులు?
- విస్తుపోయే నిజాలు..నిర్ఘాంతపోయే ఆస్థులు!

ఒక్కొక్కటిగా వివరాలు..త్వరలో..వరుస కథనాలు..మీ నేటిధాత్రిలో..

## ఢిల్లీ ఏయిర్‌పోర్టులో భారీగా వరదనీరు

- విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం
- ఢిల్లికి రావాల్సిన విమానాల దారి మల్లింపు
- దేశ రాజధానిలో జలమయమైన లోతట్టు ప్రాంతాలు





2లో..

## 13న కేసీఆర్ సమీక్ష



2లో..

నేటిధాత్రి

# దళిత బంధుతో బతుకు బాటలు

మొదటిపేజి తరువాయి

ప్రయత్నాలు చేస్తున్నారు. బహుజనుల్లో చిచ్చు రేపడానికి ప్రతిపక్షాలు పనిగట్టుకొని పథకాలు రచిస్తున్నాయి. దళిత బంధు పథకం అమలుకు నోచుకోనేదే అయినప్పుడు బిసి బంధు, ఇతర బంధులు ఎందుకు అడుగుతున్నట్లు. అంటే ఈ పథకం సాధ్యమయ్యేదే అని ప్రతిపక్షాలకు తెలుసు. ఇక తమ పార్టీల పప్పులుడకవని తెలుసు. మేమూ అమలు చేస్తామని ఎందుకు ప్రకటించడంలేదు. అంటే అమలు చేసే స్ధానంలోవున్న ముఖ్యమంత్రి కేసిఆర్ ఎక్కడ దాన్ని కూడా మెదలుపెడతాడో అన్న ఆందోళన ప్రతిపక్షాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## ప్రతిపక్షాలది పూటకో మాట:

దళిత బంధు ప్రకటించిన సమయంలో ఎలా ఇస్తారన్నారు? అందుకు లోతుపాతులకు ప్రభుత్వం అంచనా వేయకుండానే, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచించకుండానే చేసినట్లు ఆ లెక్కలు,ఈ లెక్కలు చెప్పి, ప్రజలను గందరగోళం చేసే ప్రయత్నం చేశారు. దాంతో దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు హుజూరాబాద్ నియోజకవర్గంలో మొదలు పెడతామనగానే, అదిగదిగో అక్కడ ఎన్నికలున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌ది ఎన్నికల ఎత్తుగడ అన్నారు. ఎన్నికల తాయిలంలో ఇది ఒక తురుపు ముక్క అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మొదలై, అక్కడే ఆగిపోయేదన్నారు. ప్రతిపక్షాలను అంచనాలు తారుమారు చేసేలా ముఖ్యమంత్రి కేసిఆర్ యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గం నుంచి దళిత బంధు ప్రారంభించారు. ఆ గ్రామంలోని 76 కుటుంబాలకు అందించారు. తర్వాత ముందు హుజూరాబాద్‌లో కొంత మందికి అనుకున్నా, చివరికి నియోజకవర్గంలో వున్న అన్ని కుటుంబాలకు దళిత బంధు అమలు చేయనున్నారు. అందుకు ప్రభుత్వం 2వేల కోట్లు ఖర్చు చేయనుంది. ఇంతలో ప్రతి పక్షాల గాయి మరింత పెరిగింది. దాంతో తెలంగాణలోని మరో నాలుగు మండలాల్లో దళిత బంధు అమలు కోసం సోమవారం ముఖ్యమంత్రి కేసిఆర్ సమావేశ నిర్వహించనున్నారు. ఇంతగా దళిత బంధు మీద ఒక పక్కా ప్రణాళికతో సాగుతున్న ముఖ్యమంత్రి అడుగులు అర్ధం కాక, ఒక్కొక్కరు ఒక్కో రకంగా గాబరా పడుతున్నారు.

## ప్రతిపక్షాల ఉచ్చులో అధికార పార్టీ నేతలు పడొద్దు

ప్రతిపక్షాలు అన్న తర్వాత రెచ్చ గొడతాయి. వాళ్ల ఆగమౌతున్నట్లు కనిపించకుండా ప్రభుత్వం మీద విరుచుకుపడతారు. ప్రభుత్వం తప్పులు చేసేలా ప్రయత్నాలు చేస్తారు. ఇలాంటి సమయంలోనే అధికార పార్టీ నేతలు ఎంత సంయమనంతో వుండాలి. ఈ మధ్య ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో కాస్త ఆక్టివ్ అయిన మాట వాస్తవం. దళిత బంధు లాంటి పథకం విఫల ప్రయత్నం అని చెప్పడానికి, నిరూపించడానికి అనేక ఎత్తులు, జిత్తులు వేస్తారు. విపరీత ప్రచారం చేస్తారు. అందులో భాగమే..మా ఎమ్మెల్యే రాజీనామా? చేయిమని సాగిస్తున్న ప్రచారం. నిజానికి దళిత బంధు అన్నది ఎంత గొప్ప కార్యక్రమమో అధికార పార్టీ నేతలు జనాలకు వివరించి చెప్పాలి. దళితులు అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు అర్ధమయ్యే రీతిలో చెప్పాలి. అందుకు దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950లో పంచ వర్ష ప్రణాళికలు అనే కార్యక్రమం తీసుకుని ప్రతి ఐదేళ్లకో నూతన నిర్ణయం తీసుకున్నారు. మొదటి ప్రణాళికలో నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టారు. రెండో ప్రణాళికలో పరిశ్రల స్ధాపన చేపట్టారు. మూడు ప్రణాళికలో పేదరిక నిర్మూలన అనే కార్యక్రమాలు తీసుకున్నారు. ఇప్పుడు నీతి ఆయోగ్ అని పేరు మార్చబడిన సంఘం అదే..అలాగే తెలంగాణలో కూడా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వెళ్లాతే తప్ప, ఒక్కసారే వ్యవస్ధ కుప్పకూలిపోయే పరిస్ధితి రావొద్దు. అందుకే ముఖ్యమంత్రి కేసిఆర్ గడచిన ఏడేళ్ల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు నిదర్శనం.అందులోనూ దళిత బంధు అన్నది ఎంతో గొప్ప కార్యక్రమం. దాని ఫలితాలు కొంత కాలం ఆగితే కాని కనిపించవు. ప్రతిపక్షాల కనుమరుగుకు ఆ పథకమే బీజం వేస్తుందనడానికి ఇంత కన్నా మరే పథకం అక్కరలేదు. ఇటు సమాజానికి తెరాస అవసరం, అటు రాజకీయాలకు ప్రతిపక్షాల అతిరాజకీయం జనాలకు తెలిసే రోజు దగ్గర్లోనే వుంది.

# బర్డ్స్ఇన్ ప్యారడైజ్ బడా మోసం?

మొదటిపేజి తరువాయి

అచ్చం ఈ మాటలు కూడా అలాగే వుంటాయి. కాని ఇది మాత్రం భూమ్మీదే...కాకపోతే లేని భూమి మీద...కొనని స్ధలం మీద..అంతే తేడా...ఎగబడి కొనండి. ముందే బుక్ చేసుకోండి. ఆలోచించినా ఆశా భంగం. ఇంత తక్కువ ఎక్కడా దొరకదు. కోకాపేట దగ్గర, హైటెక్ సిటీకి మరీ దగ్గర అంటూ వాట్సాప్‌లో మాత్రమే ప్రచారం. మరెక్కడా కనిపించదీ విచిత్రం. ఇప్పటికే చాల మంది అమాయకులను నమ్మించి మోసం చేసినట్లు సమాచారం. ఇంకా టార్గెట్ పూర్తి చేసుకునే పనిలో పడ్డారు. క్షణం తీరిక లేని కలల ప్రపంచం సృష్టించి వ్యాపారం సాగిస్తున్నారు. నమ్మి మోస పోవడానికి సిద్ధంగా వున్న వారి కోసం అందమైన కార్యాలయం కూడా ఏర్పాటు చేశారు. పేరు కూడా అంతే అందంగా పెట్టుకున్నారు. చక్కని అక్షరాలు పైన చెక్కించారు. వచ్చిన వారిని వచ్చినట్లు బుట్టలో వేసుకుంటారు. ఏ పబ్లిసిటీ అక్కరలేని కోట్ల రూపాయలతో జనం పెట్టుబడిని సొమ్ము చేసుకుంటున్నారు. ఎప్పుడు బోర్డు తిప్పేస్తారో తెలియని స్థితిలో డిపాజిట్ దారులను నెట్టేస్తున్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ కంపనీలు, ఉద్యోగులే టార్గెట్. ఎందుకుంటే వాళ్లకు పని తప్ప మరో ధ్యాస వుండదు. మరో ప్రపంచంతో సంబంధం వుండదు. ఎక్కడా బైటకు రారు. మోసపోయినా ఎవరికీ చెప్పుకోలేరు. వర్కు టెన్షన్ తప్ప మరో టెన్షన్‌ను పట్టించుకోలేని ఉద్యోగులు. అసలు మోసపోయామన్న ఆలోచన కూడా లేకుండా బతికే జీవులే వారికి పెట్టుబడి. మోసానికి రాబడి. ఇదే బర్డ్స్ ఇన్ ప్యారడైజ్...అంతేనా అనుకుంటున్నారా...ఎలిగేవ్ డెవలపర్స్, బిల్డర్స్ ఎలిగేవ్స్, నెస్టు మేకర్లు కూడా వీళ్లే... ఇంతఅందమైన పేర్లు పెట్టి అందమైన అబద్దపు ప్రపంచంలో అరుదైన కట్టడాలు కలల్లో చూపించి నిండా ముంచేస్తున్నారు. అమాయకులను బలిచేస్తున్నారు.

## ఎక్కడనుకుంటున్నారా




తెల్లాపూర్, కొల్లూరు ఓఆర్ఆర్ వద్ద గుంట భూమి కూడా 12 ఎకరాల 30 గుంటలు మాదే అని, అక్కడ అందమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యంత అధునాతనమైన అప్పార్టుమెంట్లు కట్టిస్తామని కస్టమర్లను ఆకర్షిస్తూ, నమ్మిస్తున్నారు. పట్టపగలు టోపీలు పెట్టి, మోసం చేస్తున్నారు. కేవలం స్వేర్ ఫీట్. కేవలం. రూ.3,300 మాత్రమే అన్న స్లోగన్ తగిలించారు. ముందు ఓ 5 లక్షల రూపాయలు చెల్లించాలి. ఆ పిదప 45 రోజుల వ్యవధిలో మరో బేరం కుదిరిన మిగతా సొమ్మంతా చెల్లించాలి. అది మాత్రం సీక్రెట్. మరి ఇవన్నీ ఎప్పుడు చేతికిస్తారు. అప్పార్టుమెంటులోకి ఎప్పుడు వెళ్లాలని అని అడిగితే 2025 వరకు అందమైన ప్రపంచం మీ సొంతం అని చెబుతున్నారట. అందుకు నమ్మించే ప్రయత్నంలో తయారు చేసిన రంగురంగుల బ్రోచర్లు కస్టమర్ల ముందు ఆవిష్కరిస్తూ, వారి కళ్లనే వారుమోసం చేసుకునేలా చేస్తున్నారు. హెచ్ఎండిఏ అనుమతుల కోసం ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఎంత సేపు...కొన్ని నెలల్లోనే అటు హెచ్ఎండిఏ, ఇటు రేరా ఒకే అన్నారంటే నిర్మాణాలు స్టార్టు అని నమ్మబలుకుతున్నారు. ఇవే నిర్మాణాలు పూర్తయిన తర్వాత స్వేర్ ఫీట్ రూ. 8వేలకు పైగా అమ్ముతామని, ముందుగా బుక్ చేసుకోవడం ఎంతో మేలని నమ్మించి మోసం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. కోకాపేట తర్వాత ఎంతో డిమాండ్ వున్న ఏరియా కావడంతో జనం కూడా ఎంతో ఆసక్తిని కనబర్చుతున్నారని సమాచారం. ఈ ఏరియా నగరంలో ఎంత విలువైందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అదే బర్డ్స్ ఇన్ ప్యారడైజ్ వారికి కోట్లు కురిపిస్తోంది. లేని స్థలాన్ని చూసి జనం కూడా కొనుగోలు చేయడం గమనార్హం. అంతామోసం అని చెప్పేవారు లేక ఇదంతా జరుగుతోంది. ఇప్పటికే ఓ యాభై మందికి ఈ లేని భూములను అంటగట్టినట్లు తెలుస్తోంది. వీరి నుంచి ఒక్కొక్కరినుంచి రూ.50 లక్షల దాకా వసూలు కూడా చేసినట్లు చెప్పుకుంటున్నారు.

## ఎంత మోసం




అసలు అక్కడ భూమి వుందా? లేదా? అన్న అనుమానం రాకుండా కొన్ని సర్వేనెంబర్లు పట్టుకొచ్చారు. వాటిని అందమైన బ్రోచర్లలో ముద్రించారు. లేవట్ చేసినట్లు కూడా గ్రాఫ్‌లు గీయించారు. అవి లేనట్లు ఎక్కడా అనుమానం రాకుండా కస్టమర్లను బోల్తా కొట్టిస్తున్నారు. అయితే వారి అంతరంగికులకు మాత్రం జనం మొత్తం పెట్టుబడిగా వచ్చిన సొమ్ముతో అక్కడే స్ధలాలు కొంటామని, అప్పుడు నిర్మాణాలు మొదలు పెడతామని చెబుతున్నారట. మరి అనుకున్న మేర లక్ష్యం నెరవేరకపోతే, మొత్తం ఆ స్ధలం కొనుగోలుకు అవసరమైన సొమ్ము జనం నుంచి వసూలు కాకపోతే...అప్పుడేం చేస్తారు? యధావిధిగానే బోర్డు తిప్పేస్తారు. సింపుల్ ఇంతకు మించి ఏమీ వుండదు. అందుకే రూపాయి పెట్టుబడి లేకుండా, గజం స్థలం లేకుండా నయా రియలెస్టేట్ మోసానికి సదరు కంపనీ ప్రతినిధులు తెగబడుతున్నారు. అంతే కాదు గతంలో ఇలాంటి ప్రాజెక్టు చేశామని,అది సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశామని కూడా గొప్పలు పోతున్నారు. 2018లో వినోద్ కుమార్ వాసిరెడ్డి, గోపాల కృష్ణ కొల్లి అనే వ్యక్తులు చేసిన పనినే, ఇప్పుడు నెస్ట్ మేకర్స్ పేరుతో మనోజ్ఞ, భూపాల్‌రెడ్డి అనే వ్యక్తులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఇది మోసమని తెలిసినా, బైట పడితే శిక్షలు ఖాయం. నిజానికి ఈ ప్రమోటర్స్ చేస్తున్న ప్రచారానికి సంబంధించిన భూమి సర్వే. నెంబరు.29,30,31,32,41,42లు అసలు ఈ కంపనీల మీద రిజిస్టరే కాలేదు. కాని 45 రోజుల్లో మొత్తంసొమ్ము జమచేస్తే 80 గజాల స్థలం మీదే అని నమ్మిస్తున్నారు. మోసం దర్జాగా చేస్తున్నారు. జనం నమ్మినంత కాలం ఇలాంటి మోసాలు జరుగుతూనే వుంటాయి. మోసాలు చేసేవాళ్ల సమాజంలో పెద్ద వ్యక్తులుగా చెలామణి అవుతూనే వుంటారు. అందుకే ప్రజలారా తస్మాత్ జాగ్రత్త అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ ,నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ ఆవరణలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 7.80 లక్షల రూపాయల విలువ చేసే బ్యాటరీ స్కూటీలు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను మంత్రి శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగాలలో రిజర్వేషన్ లతోపాటు, చదువులలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. అంతేగాక బ్యాంకుల ద్వారా దివ్యాంగులకు రుణాలను ఇవ్వడంతో పాటు, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కింద మహబూబ్ నగర్ జిల్లాలోని దివ్యాంగులకు ఒక్కొక్కటి లక్ష రూపాయల విలువ చేసే 6 బ్యాటరీ స్కూటీలు, ఒక్కొక్కటి 45 వేల రూపాయల విలువ చేసే 4 బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల శాఖ అధికారిని రాజేశ్వరి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణకే గర్వకారణం

**సుబేదారి(హనుమకొండ జిల్లా),నేటిధాత్రి:** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. చాకలి ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26వ తేదీన జన్మించారు. 1985 సెప్టెంబర్ 10వ తేదీన మరణించారు.తెలంగాణ పోరాట యోధులను గుర్తించి, తగిన గౌరవం కల్పించడంలో సీఎం కేసీఆర్ ఎప్పుడు ముందుంటారని మంత్రి అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాట యోధురాలైన వీర వనిత చాకలి ఐలమ్మ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలో జన్మించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఆమె చేసిన సాయుధ పోరాటమే తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని మంత్రి అన్నారు.



# నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం : మంత్రి జగదీష్ రెడ్డి

**నల్గొండ,నేటిధాత్రి:** ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రూ. రెండు కోట్ల 10 లక్షల వ్యయం తో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్, ల్యాబ్‌ను మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే అంటే ప్రజలు భయపడేవారని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ వైద్య రంగం బలోపేతానికి తీసుకున్న చర్యల వల్ల చిన్న జ్వరం నుంచి, క్యాన్సర్ వరకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రభుత్వ దవాఖానాల్లో ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని మంత్రి అన్నారు. వైద్య నిర్ధారణ పరీక్షల కోసం అన్ని ఆస్పత్రుల్లో ప్రభుత్వమే డయాగ్నోస్టిక్ ల్యాబ్లను ఏర్పాటు చేసిందని అన్నారు.నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన %జు% స్కాన్ ల్యాబ్ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజక వర్గ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్, నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్,జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ జై సింగ్ రాథోడ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృ నాయక్, డాక్టర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిట్యాల ఐలమ్మ 36వ వర్ధంతి

**డెస్క్,నేటిధాత్రి:** గోదావరిఖని కోర్టు చౌరస్తా చాకలి ఐలమ్మ విగ్రహ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి 36వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రామగుండం కార్పొరేషన్ పట్టణ అధ్యక్షులు నగునూరి శంకర్ ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి నారాయణ .ఆధ్వర్యంలో.రజక సేవా సంఘం అధ్యక్షులు నగునూర్ శంకర్ రజక మాట్లాడుతూలి రాష్ట్రంలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 36వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు తెలుపుతూ మన చిరకాల వాంఛ ఐన ఎస్సీ రిజర్వేషన్ కోసం మూకుమ్మడిగా పోరాటం చేసి సాధించుకునే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర రజక కులస్తులను కోరారు. నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దయా నర్సింగ్ మరియు కళాకారులు రవీందర్ పాల్గొన్నారు మరియు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య. రజక. రాష్ట్ర సహాయ కార్యదర్శి ముఖ్య రా రాజేశంలిరాష్ట్ర కళా కారం మండలి అధ్యక్షులు ఏజ్జా రాజయ్య రాష్ట్ర యూత్ కార్యవర్గ సభ్యులు కాసర్ల సంపత్. జిల్లా గౌరవ అధ్యక్షులు రాచూరి నరసయ్య జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క కార్పొరేషన్ అధ్యక్షురాలు నేరెళ్ల. ఆశ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ తోటపల్లి నరేష్. జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఓదెలు రజక. రావుల అశోక్ .జిల్లా సంయుక్త కార్యదర్శి వంగపల్లి రాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై నాల రవి కార్పొరేషన్ సలహాదారులు పుణ్యం రాజమౌళి . కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల సురేష్.టిఆర్ఎస్ యూత్ నాయకులు ముప్పు సురేష్...కార్యకర్తలు ముక్కెర భూమయ్య పైడిపల్లి నర్సింగ్ మునిగంటి నరేష్ కల్లేపల్లి బక్కన్న గాంధీనగర్ మొగిలి రజక. 8 లైన్ కాలనీ. పెద్దమనిషి గుండ్రాతి మల్లన్న రజక. ఓదెలు రజక ...రజక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల ద్వారా మందుల సరఫరా

మొదటిపేజి తరువాయి

చేయవచ్చన్నారు. బేగంపేట విమానాశ్రయాన్ని ఏరోస్పేస్ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దాలని, ఏవియేషన్ వర్సిటీగా మార్చాలని కేంద్ర మంత్రిని సింధియాను కోరారు. ఏవియేషన్ వర్సిటీ తీసుకొస్తే ఎంతోమంది యువతకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. వికారాబాద్ కొత్త కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ త్వరలో ప్రారంభిస్తారని చెప్పారు.

# 31న కేసీఆర్ సమీక్ష

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలోని మరో నాలుగు మండలాల్లో దళితబంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. హుజూరాబాద్‌తోపాటు మధిర నియోజకవర్గంలోని చింతకాని, తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి, అచ్చంపేట–కల్వకుర్తి నియోజకవర్గాల్లోని చారగొండ, జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలాల్లో అమలు చేస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు. ఈ నాలుగు మండలాల్లో దళితబంధు అమలుకు చేపట్టాల్సిన కార్యాచరణ కోసం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం కార్యాలయం తెలిపింది. ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాల మంత్రులు, జెడ్పీ ఛైర్మన్లు, కలెక్టర్లు, మధిర, తుంగతుర్తి, అచ్చంపేట, కల్వకుర్తి, జుక్కల్ నియోజవర్గాల ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొంటారు.మంత్రి కొప్పుల ఈశ్వర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు సమావేశంలో పాల్గొననున్నారు. దళితబంధు పథకం తీరుతెన్నులను వివరించేందుకు క్షేత్రస్థాయి అనుభవం కలిగిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆహ్వానితులుగా సన్నాహక సమావేశంలో పాల్గొంటారు.

# అధికారికంగా ఐలమ్మ జయంతి,వర్ధంతి

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్ ,నేటిధాత్రి:** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ, చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి , వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. చాకలి ఐలమ్మ సెప్టెంబరు 26, 1895న జన్మించారు. సెప్టెంబర్ 10, 1985న మరణించారు.

# ఢిల్లీ ఏయిర్‌పోర్టులో భారీగా వరదనీరు

మొదటిపేజి తరువాయి

న్యూఢిల్లీ, నేటిధాత్రి: దేశ రాజధాని ఢిల్లీలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఇందిరాగాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయంలో ( ఢిల్లీ ఏయిర్ పోర్టు ) భారీగా వరదనీరు నిలిచింది. రన్‌వేతోపాటు విమా నాలను నిలిపివుంచే స్థలం కూడా పూర్తిగా నీట మునిగింది. దాంతో ఢిల్లీ విమానాశ్రయానికి రావాల్సిన విమానాలను దారి మళ్లిస్తున్నారు. ఇప్పటికే నాలుగు దేశీయ, ఒక అంతర్జాతీయ విమానాన్ని ఢిల్లీకి బదులుగా జైపూర్,అహ్మదాబాద్ విమానాశ్రయాలకు మళ్లించారు.

ఇదిలావుంటే ఢిల్లీలో ఇవాళ కూ డా ఆకాశం మేఘావృతమై ఉంటుందని,అక్కడక్కడ చిరు జల్లుల తోపాటు కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకా శం ఉన్నదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నరు. మరోవైపు వర్షం తగ్గితే విమానాశ్రయంలో నీటిని తొలగించి విమానాల రాకపోకలను పునరుద్ధరిస్తామని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపారు.

# 9/11 ఘటన మానవత్వంపై జరిగిన దాడి

మొదటిపేజి తరువాయి

నూతనంగా నిర్మించిన సర్దార్‌ధామ్ భవన్‌ను శనివారం ప్రారంభిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 11వ తేదీకి ఉన్న ప్రాముఖ్య తను గుర్తుచేశారు.

అలాగే కొన్నేళ్ల క్రితం ఇదే రోజున స్వామి వివేకానంద షికాగోలో ప్రసంగించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రసం గం ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తిం పు పొందిన విషయం తెలిసిందే. ఈ రోజున భారతీయ సంప్రదాయంలోని మానవతా విలువలను వివేకా నందుడు ప్రపంచానికి పరిచయం చేశార న్నారు.ఆ విలువలే 9/11 వంటి దాడులకు పరిష్కా రం చూప గలవన్నారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచం క్రమ ంగా గుర్తిస్తోందన్నారు.

అలాగే తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి 100వ వర్ధంతి నేపథ్యంలో బనారస్ హిం దూ విశ్వవిద్యాలయంలో ఆయన పేరిట తమిళ భాషాధ్యయనంపై పీఠం ఏర్పాటు చేస్తామని మోదీ ఈ సంద ర్భంగా ప్రకటించారు

# నేడే నీట్ పరిక్ష

మొదటిపేజి తరువాయి

**దిల్లీ,నేటిధాత్రి:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం (సెప్టెంబర్ 12) జరగనుంది. దేశ వ్యాప్తంగా సుమారు 16లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. 202 పట్టణాల్లో 3,842 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పెన్నూ పేపరు విధానంలో నిర్వహించే ఈ పరీక్ష రేపు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. మధ్యాహ్నం 1.30గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు తెలిపారు.తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు లక్ష మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయనున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది పట్టణాల్లో 151 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. తెలంగాణలో 7 పట్టణాల్లో 112 కేంద్రాల్లో పరక్షకు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, ఫొటో, గుర్తింపు కార్డు మాత్రమే అనుమతించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) స్పష్టంచేసింది. మాస్కు తప్పనిసరని, చిన్న శానిటైజర్ బాటిల్‌ను కూడా అనుమతిస్తామని తెలిపింది. హిందీ, ఆంగ్లంతో పాటు మొత్తం 11 ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్ష జరగనుంది. కరోనా నేపథ్యంలో అభ్యర్థులకు థర్మల్ స్క్రీనింగ్ కూడా చేయనున్నారు.

నేటిధాత్రి

నిఘాదృష్టి ప్రజా స్వరం

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

ఆదివారం 12-09-2021

## అమరవీరుల సంస్కరణ సభలో రవిచంద్ర

**సుబేదారి(హన్మకొండ),నేటిధాత్రి:** సుబేదారి లోని అటవీశాఖ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమర వీరుల పైలాన్ ను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ఆశా మరియు.గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు రవిచంద్ర .ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పైలాన్ ని ఆవిష్కరించారు.అనంతరం విధినిర్వహణలో అమరులైన అటవీశాఖ అధికారులకు నివాళులర్పించారు.ఈ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెరాస రాష్ట్ర నాయకులు గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అటవీశాఖ అమరవీరుల నూతన పైలాన్ ఏర్పాటుకు,దాని చుట్టూ గ్రానైట్ మా వంతుగా మా సంస్థ గాయత్రి గ్రానైట్ ద్వారా అందించడం చాలా సంతోషంగా.గర్వంగా ఉందన్నారు.అనంతరం అటవీ అమర వీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వం అటవీశాఖ అభివృద్ధికీ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రానున్న రోజుల్లో అతిత్వరలో ఫోడుభూముల సమస్య పరిష్కారం చేస్తోంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అటవీశాఖ అధికారి అర్పణ,డిఎఫ్ఓ భిక్షపతి,ఫారెస్ట్ రేంజ్ అధికారి సురేష్,అటవీశాఖ



అధికారుల సంఘం అధ్యక్షుడు సాంబు,కార్యదర్శి,కమిటీ సభ్యులు,అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## తిరుగులేని రాజకీయ శక్తి టీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం

### ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొడదాం

- పారదర్శకంగా పార్టీ కమిటీలు ఏర్పాటు..
- సామాజిక మాధ్యమాల్లో ఆక్టివ్ ఉండండి.
- పనిచేసిన వారికి ప్రాధాన్యం..
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..

**వరంగల్ ప్రతినిధి,నేటిధాత్రి:** తెలంగాణాలో టీఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు..వరంగల్ లోని రాజశ్రీ గార్డెన్ లో డిప్యూటీ మేయర్ రిజ్వానా



షమీమ్ మసూద్, కార్పోరేటర్లు,ముఖ్యనాయకులు,నియోజకవర్గ శ్రేణులు,అన్ని విబాగాల నాయకులు,కార్యకర్తలతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశం ఏర్పాటు చేసారు..పార్టీ కమిటీలు,నియోజకవర్గ అభివృద్ధి,పార్టీ నిర్మాణం గురించి చర్చించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ..



➤ టీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి.ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడిగా మొదలై నేడు టీఆర్ఎస్ ను తెలంగాణాలోనే అతిపెద్ద పార్టీగా నిలిపారు.. తెలంగాణా ప్రయోజనాల కోసం పని చేసే ఏకైక పార్టీ టీఆ ర్ఎస్.. ➤ టీఆర్ఎస్ కు కార్యకర్తలే బలం.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ మార్గనిర్దేశనంలో పార్టీ అద్బుతంగా ముందుకు సాగుతుంది.. ➤తెలంగాణ సాదించిన పార్టీ టీఆర్ఎస్..తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నది టీఆర్ఎస్ ప్రభుత్వం.. ➤ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో వివరించండి..నియోజకవర్గంలో గతంలో లేనివిదంగా అభివృద్ధి పనులు..పని చేయడం ఎంత ముఖ్యమో,చేసింది ప్రజలకు చెప్పుకోవటం అంతే ముఖ్యం.. ➤ పార్టీ కోసం కృషి చేసిన వారికి పార్టీ నూతన కమిటీలలో ప్రాదాన్యం ఉంటుంది..అన్ని డివిజన్లలో అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం..పార్టీ కోసం పనిచేసే వారిని కాపాడుకుంటా ం. కార్యకర్త లను కంటికి రెప్పలా చూ సుకుం టాం.ఉద్యమం నుండి నేటి వరకు పనిచేసిన ప్రతీ ఒక్కరిని కాపాడు కుంటాం.. ➤ పార్టీపట్ల క్రమశిక్షణ అవసరం,అలసత్వం వహించొద్దు. పదవుల్లో ఉన్నవారు పదవుల్లో లేని వారికి అండగా నిలవాలి. .పదవు లు రాని వారు అదైర్య పడొద్దు వారికి తిరిగి అవకాశం లబిస్తుంది..ప్రతీ ఒక్కరిని కాపాడుకునే బాద్యత నాదే.. ➤ ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొడదాం..మనం చేసిన పనిని వివరిద్దాం.సామాజిక మాధ్యమాల్లో ఆక్టివ్ అవండి..యూత్ సోషల్ మీడియాలో ఆక్టివ్ ఉండాలి..ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ,ప్రత్యర్థుల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి..సోషల్ మీడియాలో ఆక్టివ్ ఉన్నవారికి కమిటీలలో చోటు..అంతిమంగా పార్టీ నే ఫైనల్..కేసీఆర్ నాయకత్వంలో,మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో మనమంతా ముందుకు సాగాలి..కష్టపడి,క్రమశిక్షణతో పనిచేస్తే వారికి తగిన గుర్తింపు ఉంటుంది..

## పలుగ్రామాలలో టీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



**మొగుళ్లపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు, మొగుళ్లపల్లి మండలం పెద్ద కోమటిపల్లి, అక్కినపల్లి, వేములపల్లి, కాసుల పాడు,గ్రామాలలో టీ ఆర్ ఎస్ నూతన కమిటీలను స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య ఏకగ్రీవంగ ఎన్నిక చేశారు.నూతన కమిటీ సభ్యలకు ఎన్నిక పత్రాన్ని మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు జెడ్పీటీసీ జోరిక సదయ్య అందజేశారు. ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ జోరిక సదయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు. మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ పాల్గొన్నారు పెద్ద కోమటిపల్లి గ్రామ టీ ఆర్ ఎస్ నూతన కమిటీఅధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్ ఉపాధ్యక్షుడు జక్కుల రమేష్ యాదవ్ కార్యదర్శి గండు ఓదెలు సంయుక్త కార్యదర్శి వేషాల శ్రీకాంత్ కోశాధికారి దురిశెట్టి సంపత్ప్రచారకార్యదర్శి మెరుగు సదయ్యకార్యవర్గ సభ్యులు మారపల్లి సదయ్య బండి పెద్ద తిరుపతి ,దొంగల రవి, గడ్డం రాములు, లక్ష్మయ్యపెద్ద కోమటిపల్లి ఆర్ ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడు వేషాలరాజు పటేల్ ఉపాధ్యక్షుడు ధన వెనీ శివకార్యదర్శి మెరుగు హరీష్అక్కినపల్లి ఆర్ ఎస్ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు దూడ పాక కొమురయ్యఉపాధ్యక్షుడు సప్పిడి సంపత్ కార్యదర్శి సరిగమల రాజు **వేములపల్లి టిఆర్ఎస్ గ్రామ కమిటీ** అధ్యక్షుడు అరె రమేష్ఉపాధ్యక్షుడు ముకుంద సమ్మయ్య కార్యదర్శి పోచంపల్లి రమేష్ **కాసుల వాడు టీ ఆర్ ఎస్ గ్రామ కమిటీ** కమిటీ అధ్యక్షుడు కంది శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు మట్టికే రామారావు ప్రధాన కార్యదర్శి కుర్మా ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పెద్ద కోమటిపల్లి గ్రామ సర్పంచ్ మంద సునీల్ రెడ్డి అక్కినపల్లి ఎంపిటిసి రొంటాల రాజేశ్వరి సంపత్ సర్పంచ్ మెట్టు వనమాల వేములపల్లి సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యామ్ సుందర్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తికొండ సాంబయ్య గుత్తికొండ తిరుపతి శీలం అనిల్ కాసుల పాడు సర్పంచ్ రవి పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో పాడి గేదె మృతి



**సుబేదారి( హన్మకొండ జిల్లా )నేటిధాత్రి:** హంటర్ రోడ్‌లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి , భారత్ పెట్రోలియం నవీన పెట్రో సర్వీసెస్ ఆవరణలో గడ్డి మేస్తూ ఉండగా భారత్ పెట్రోలియం వారు ఎలాంటి జాగ్రత్త తీసుకోకుండా, పట్టింపు లేకుండా, అజాగ్రత్తగా ఉండడం వల్ల ఎలక్ట్రిక్ వైర్లు తగిలి బర్రె కరెంట్ షాక్‌తో మృతి చెందిందని గేదె యజమాని రుద్రాక్ష పూర్ణచందర్ పేర్కొన్నారు .బర్రె సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని, భారత్ పెట్రోల్ పంప్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల చుడి బర్రె చనిపోవడం జరిగిందని, కావున భారత్ పెట్రోల్ పంపు యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని, ఆదు కోవాలని ఆయన పేర్కొన్నారు.

## శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**డెస్క్,నేటిధాత్రి:** నగరపాలక సంస్థ పరిధిలోని శివారు కాలనీలో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు..శుక్రవారం కరీంనగర్ నగర పాలక సంస్థ 3వ డివిజన్ లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 12 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు మేయర్ వై.సునీల్ రావు ,కమిషనర్ గరిమ అగర్వాల్ తో కలిసి బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ భూమి పూజ చేసినారు.. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ .. నగరపాలక సంస్థ పరిధిలోని శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్ని డివిజన్లలో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు..నగరంలోని ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలువకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని .అవసరమైతే తాత్కాలికంగా కచ్చ నాళాలు కొట్టి ఇ నీటిని పంపేయా లని సూచించారు.. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా వేగవంతం



- మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- నగర వ్యాప్తంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలిలి...
- 3 వ డివిజన్ లో 12 లక్షలతో సీసీ రోడ్డు పనులు
- మంత్రి గంగుల కమలాకర్

చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.. అభివృద్ధి పనుల పై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి-హరి శంకర్ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్ ,బండారి వేణు నగరపాలక సంస్థ డీఈ మసూద్ఈ గట్టు స్వామీ,నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ దొమ్మటి శంకర్ ,ప్రసాద్ ,శ్రావణ్,సాంబయ్య,కలీం,సుల్తానా,క్రాంతి, వెంకటమ్మ,కాంపల్లిమహేష్, పొన్నాల వెంకన్న,వెదిరసతీష్,ఆకులసంపత్, సిరిపురంసాయి,లక్ష్మీ నరసమ్మ,శంకరమ్మ,రాజలింగం,కొయ్యడ అజయ్,పోతర్ల చంద్రయ్య,డాక్టర్అస్మత్ తదితరులు పాల్గొన్నారు

## నిమజ్జన ఏర్పాట్లను పరిశిలించిన ఏసీపీ

**వర్ధన్నపేట,నేటిధాత్రి:** పురపాలక సంఘం నందు శనివారం కోనారెడ్డి చెరువులో వినాయక నిమజ్జనం చేసే ప్రదేశమును పరిశీలించిన వర్ధన్నపేట ఏ.సి.పి.రమేష్ బాబులు పరిశిలించారు.వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో ఉన్న వినాయకులను నిమజ్జనం చేయడం కోసం మొత్తం పట్టణ పరిధిలో 50 వినాయకులను వార్డులో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వినాయకులను నిమజ్జనం చేయడం కోసం మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ ఆధ్వర్యంలో క్రేన్ తో నిమజ్జనం చేయుటకు ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు లైటింగ్ ఏర్పాటు,ఇతర ఏర్పాటు చేయుటకు గాను ఏ.సి.పి రమేష్ బాబు చైర్ పర్సన్ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్ గొడిశాల రవీందర్ , తహసీల్దార్ నాగరాజు , యస్.ఐ రామారావు , వైస్ చైర్మన్ కొమాండ్ల ఎలెందర్ రెడ్డి ,వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి ,ఆర్.ఐ లోకేష్ మరియు వి.ఆర్.ఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ స్టడీ సర్కిల్‌లో ప్రవేశ పరీక్షలు

**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు యుపిఎస్సి-సి ఎస్ ఏటి- 2022 పరీక్షలకోసం 2021- 2022 విద్యా సంవత్సరంలో 100 మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తోందని, రిజర్వేషన్ల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33. 33 శాతం సీట్లు మరియు అన్ని రేజర్వేడ్ కేటగిరిలో వికలాంగులకు 3 శాతం సీట్లు కేటాయించడం జరుగుతోందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీ మేన శ్రీను తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షలు దరఖాస్తు చేసుకోవాలని మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని అన్నారు .యూపీఎస్సి(సి ఎస్ ఏ టి-2022) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ/ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా 9-9 -2021 నుండి ఆన్లైన్ http://tmreis.telangana.gov.inవెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి మరియు దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ 18 -9-2021.మరియు స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష తేదీ 26 -9 -2021. నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించబడుతుందని అన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీ మేన శ్రీను ప్రకటనలో తెలియజేశారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్040-23236112 సంప్రదించగలరు అన్నారు.

## కోవిడ్ జాగ్రత్తలు, వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం

నర్సంపేట, నేటిధాత్రి: కోవిడ్ (కరోనా) జాగ్రత్తలు, వ్యాక్సినేషన్ ప్రక్రియ పైన అవగాహన కార్యక్రమం శనివారం నర్సంపేట మండలం లోని బాంజీపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వ్యాక్సినేషన్ సెంటర్ లో ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సమితి ఆధ్వ ర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో బ్యానర్ల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ మాటాడుచు కరోనా టీకా అపోహలు విడనాడి నేను టీకా వేయించుకున్నాక దృఢంగా, బలంగా ఉంటాను అనే నమ్మకం, దయిర్యం కలిగి ఉండి మొదటి మరియు రెండవ డోసులు తప్పనిసరిగా ప్రతీ ఒక్కరూ వేయించుకోవాలని తెలియజేశారు. మాస్కును ప్రతీ



ఒక్కరూ మీ నోరు, ముక్కు మరియు గడ్డం కప్పే విధంగా ధరించాలని, శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోవడం మరువద్దని అలాగే ప్రతీ ఒక్కరూ కనీసం ఆరు అడుగుల భౌతిక (సామాజిక) దూరం పాటించాలని తెలిపారు. కరోనా కట్టడికి కరోనా టీకాలు రెండు డోసులు వేసుకోవడమే ఎకయక మార్గమని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు వై. బేబీ, వి. హరి చందన్, ఏఎన్ఎంలు సి హెచ్ యాక లక్ష్మి, జి సుజాత, కె. శ్యామల, అటెండర్ రషీద్ మరియు వ్యాక్సినేషన్ కొరకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్ ప్రారంభం

**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలనుసారము, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్ నందికొండ నర్సింగ్ రావు శనివారం న్యాయ సేవా లోక్ అదాలత్ సదనము భవనములో లోక్ అదాలత్ కు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, డాక్టర్ బి.గోపి, కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ తరుణ్ జోషీ, వరంగల్ మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి జి.వి. మహేష్ నాథ్ మరియు ఇతర న్యాయమూర్తులు, అడిషనల్ డి.సి.పి. కె.పుష్ప, బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్స.జనార్దన్, భైరపాక జనార్దన్, వరంగల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ కె.వి.ఈశ్వర్ నాథ్ మరియు ఇతర న్యాయవాదులు,లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా (23) బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో 10 బెంచీలను, మహబూబాబాద్- 3, జనగామ -4, ములుగు -2, తొర్రూర్- 1, నర్సంపేట- 1 మరియు పర్కాల-2, బెంచీలను మొత్తంగా 23 బెంచీ లను ఏర్పాటు చేసినట్లు న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, కార్యదర్శి జి.వి. మహేష్ నాథ్ తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ప్రెసిడెంట్ మొలుగూరి రంజిత్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను మరియు త్రాగు నీరు అందజేయడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆవిర్భావం

**కాజీపేట,నేటిధాత్రి:** వరంగల్ జిల్లా కేంద్రంగా పని చేస్తున్న గౌడ సంక్షేమ సంఘం, కరీంనగర్ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘాలను విలీనం చేస్తూ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘంగా నామకరణం చేశారు. కాజీపేటలో రాష్ట్ర గౌడ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర నాయకులు గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రెండు సంఘాలను ఒకే సంఘంగా ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీ చైర్మన్ గా సింగం సత్తన్న గౌడ్, రాష్ట్ర కన్వీనర్‌గా జనగాం శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సంఘం ఏ రాజకీయ పార్టీతో సం బం ధం లేకుండా ఉంటూ, పూర్తిగా గీత కార్మికులు సమస్యల కోసం పోరాడు తుందని స్పష్టం చేశారు. గౌడ కులస్తుల ను ఐక్యం చేస్తూ వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడానికి సంఘం అహర్నిశలు పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు విరగోని పెంటయ్య గౌడ్, గోపగానీ సారయ్య గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కలర్ సతన్న గౌడ్, సంపునూరి మల్లేశం గౌడ్, మర్కా లింగయ్య గౌడ్, కర్బుజ తిరుపతి గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జూలూరి రంజిత్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్,తాళ్ళపెల్లి రమేష్, చిర్ర నర్సింగ్ గౌడ్, కోతి సాంబరాజు, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

సైబర్ నేరగాళ్ల బెడద రోజురోజుకూ ఎంతలా పెరిగిపోతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు... ప్రస్తుతం ఏం చేయాలన్నా ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు నయా రూట్లలో ప్రజలను బురిడీ కొట్టించి ఏదో ఒక విధంగా భారీగా డబ్బులు దండుకుంటున్న ఘటనలు చాలానే చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం భారత్ మొత్తం డిజిటల్ ఇండియాగా మారుతుంటే... డిజిటల్ ఇండియా కాస్త సైబర్ నేరగాళ్లకు ఎంతో ఫేవర్‌గా మారిపోతోంది. అపరిచితుల మాయమాటలు నమ్మొద్దని, సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

- రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు
- ఓటీపీ అడుగుతారు... ఖాతా ఖాళీ చేస్తారు
- అందినకాడికి దండుకుంటున్న వైనం
- కస్టమర్ కేర్, బ్యాంకు నుంచి అంటూ కాల్స్
- అప్రమత్తంగా ఉండకుంటే అంతే...
- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం



**కాజీపేట,నేటిధాత్రి:** పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్ళపై ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల బెడద మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం ఇండియా కాస్తా డిజిటల్ ఇండియాగా మారిపోతున్న నేపథ్యంలో ప్రతి చోట కూడా క్యూఆర్ కోడ్ ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. క్యూఆర్ కోడ్ ద్వారానే ఎక్కువ మంది వివిధ రకాల కార్యకలాపాలు చేస్తున్నారు. అయితే ఈ క్యూఆర్ కోడ్ విషయంలో కూడాజాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ వాడకం పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేసే ఘటనలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఈ విధంగా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీసులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్న తరుచు ఎక్కడో ఒక చోట సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. సైబర్ నేరాలు జరగడానికి గల కారణాలు ఏమిటి, సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఫిర్యాదు చేసే సమయంలో ఎటువంటి సమాచారం **ఇవ్వాల్సి ఉంటుంది అనే సమాచారం మీకోసం..**

**అధికంగా మోసపోతున్నది విద్యావంతులే...**

సైబర్ నేరగాళ్ళచేతిలో చదువుకోని వారి కంటే చదువుకున్న వారే ఎక్కువ మోసపోతున్నారు. దీనికి ముఖ్య కారణం సులువుగా డబ్బులు సంపాదించాలనే కోరిక ఒకటయితే, ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన లేకపోవడం మరొక కారణం. సైబర్ నేరగాళ్ళ చేతిలో పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందాలంటే బాధితులు వెంటనే 155260 నెంబర్‌కి లేదా 100కి కాల్ చేసి సైబర్ నేరానికి సంబందించిన వివరాలను తెలిపితే, నేరస్తుల బ్యాంక్ అకౌంటును వెంటనే నిలిపివేయడం జరుగుతుంది. ఆ తరువాత సంబందిత బ్యాంక్ అకౌంటులో నిలిపివేయబడిన డబ్బులను పోలీస్‌స్టేషన్ ద్వారా బాధితుడు తిరిగి పొందేలా చేయవచ్చు. ఒకవేళ బాధితులు ఆలస్యంగా ఫిర్యాదు చేస్తే, ఆ లోపు నేరస్తుడు సంబందిత బ్యాంక్ అకౌంటు నుండి డబ్బులు ఖాళీ చేస్తాడు. ఇలాంటి సమయాలలో డబ్బు తిరిగి పొందడం కష్టం. కాబట్టి సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయిన వారు వెంటనే ఫిర్యాదు చేయడం ముఖ్యం.




**155260 లేదా 100 నెంబర్‌కి కాల్ చేసేసమయంలో ఫిర్యాదుదారుని వద్ద ఉండవలసిన వివరాలు:**

1.మీ పేరు, ఫోన్ నెంబర్

2.డబ్బులు పోగొట్టుకున్న బ్యాంక్ పేరు, అకౌంటు నెంబర్

3.ఒక వేళ ఫోన్ పే, గూగుల్‌పే వంటి వాలెట్‌లు లేదా ఫ్లిప్ కార్డ్, స్నాప్‌డీల్ వంటి సైట్‌ల నుండి డబ్బులు పోగొట్టుకుంటే ఆ వాలెట్, వెబ్ సైట్ పేరు, అకౌంటుకు సంబందించిన వివరాలు

4.అర్థికలావాదేవీలు జరిగిన తేదీ, సంబందిత లావాదేవి నెంబర్

5. ఆర్థిక లావాదేవీలకు సంబందించిన ఫోటో లేదా స్క్రీన్షా ట్ వంటి వివరాలు ఉండాలి.

6. ఆ తరువాత ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ (డబ్ల్యూడబ్లూడబ్ల్యూ. సైబర్‌క్రైమ్.జీఓటీ.ఇన్) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు.

**సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే తెలుసుకోవలసిన విషయాలు...**

- తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించండి అనే పేరుతో వచ్చే ప్రకటనలను ప్రజలు నమ్మకూడదు.
- ఫ్రీ గిఫ్ట్‌లు, లాటరీల పేరుతో వచ్చే ప్రకటనలను ఎవరూ నమ్మి మోసపోకండి.
- ఓఎల్‌ఎక్స్ వంటి వెబ్ సైట్‌లలో వస్తువులను అమ్మే సమయంలో ఎవరైనా వ్యక్తి క్యూఆర్ కోడ్ పంపి స్కాన్ చేసి డబ్బులు పొందండి అని అంటే, ఎట్టి పరిస్థితులలోను నమ్మకండి.
- తక్కువ ధరలకే వాహనాలు, వస్తువులు అని వచ్చే ప్రకటనలను ఎట్టి పరిస్థితులలోను నమ్మకండి.
- నేరుగా సంబందిత వ్యక్తిని కలిసిన తరువాతనే వస్తువులను కొనండి.
- సోషల్ మీడియాలో ప్రముఖుల పేర్లపై లేదా మీకు తెలిసిన వ్యక్తుల పేర్లపై అకౌంట్ క్రియేట్ చేసి అత్యవసరంగా డబ్బులు సాయం కావాలని అడిగితే నమ్మకండి.

**ఫోన్‌లో వివిధ రూపాల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయకండి.**

ఆన్‌లైన్ ద్వారా జాబ్‌లు, లోన్‌లు ఇస్తున్నామని వచ్చే మెసేజ్ లింక్‌ల ప్రకటనలు నమ్మి డబ్బులు పంపించి మోసపోవద్దు. జాబ్ లు ఇచ్చే కంపెనీలు ఎవరిని కూడా ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపించమని అడగరు. అత్యాశకుపోయి అపరిచిత వ్యక్తులకు ఆన్ లైన్ ద్వారా డబ్బులు పంపించి మోసపోరాదు. ఫేక్ కాల్స్‌కి స్పందించరాదు. సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత ప్రకటనలను నమ్మి ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయరాదు. బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరు కుడా మీ వ్యక్తిగత వివరాలు లేదా ఆధార్, ఓటీపీలు ఫోన్‌లో అడగరు. మీరు ఎవరికీ ఆ వివరాలు ఇవ్వవద్దు.

**సైబర్ నేరాల నివారణపై సూచనలు...**

కంప్యూటర్ కు సంబంధించి డెస్క్ కంప్యూటర్ లేదా ల్యాప్ టాప్ లకు పాస్‌వర్డ్ వాడాలి. వీలైనంత ఎక్కువగా ఇంటర్ నెట్ ప్రైవసీగురించి తెలుసుకోవాలి. అనుమానంగా ఉన్న ఫోన్‌కాల్స్, సందేశాలు, మెయిల్స్‌లకు స్పందించరాదు. అనుమానాస్పద ఫ్రెండ్ రిక్వెస్ట్‌లకి సైతం స్పందించరాదు. వారితో చాట్ చేయకూడదు. అవసరమైన మెయిల్స్‌ని మాత్రమే ఓపెన్ చేయాలి. డెబిట్‌కార్డు, క్రెడిట్ కార్డు సమాచారం ఎవరితోనూ షేర్‌చేసుకోవద్దు. మీ మెయిల్స్ కి వచ్చే ఓటీపీ సందేశాన్ని ఎవరికి చెప్పరాదు. బ్యాంక్‌కు సంబంధించిన ఏ అధికారి కూడా ఎవరిని ఓటీపీ అడగరు. మీ ఫోటోలు సోషల్ మీడియాలో ఎక్కువగా షేర్ చేయకపోవడం ఉత్తమం.

# కాగితపు సంచుల తయారీని ప్రోత్సహించాలి



- ఢిల్లీలో జరిగే ఎగ్జిబిషన్ కు బల్దియా ఉత్పత్తుల ఎంపిక.
- అంతర్జాలం లోకి మెప్మా ఉత్పత్తులు.
- బల్దియా మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ ప్రతినిధి, నేటిధాత్రి:** కాగితపు సంచుల తయారీ ని ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని బల్దియా మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్(సి.ఓ) లతో ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో స్వయం సహాయక మహిళా బృందా ల చే తయారు చేయబడు తున్న ఉత్పత్తుల ను ఎంతగానో ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని, బల్దియా తరపున ఇప్పటికే ఎస్.హెచ్.జీ మహిళలకు కాగితపు సంచులు తయారీలో శిక్షణ అందజేసిన నేపథ్య ంలో జిడబ్లుఎం సి ప్రాంగణంలో అట్టి యూనిట్ ను ప్రారంభించాలని, ఇందుకు అవ సరమైన కాగితాన్ని కార్పొరేషన్ అందించాలని అన్నారు. దూప్ స్టిక్ యూనిట్ ప్రస్తుతం కమిటీ హాల్‌లో నిర్వహించడం జరుగుతుం దని, అలా కాకుండా ప్రధాన కార్యాలయం లోని మెప్మా కార్యాలయం పై భాగం లో పెద్ద ఎత్తున మిషనరి ఏర్పాటు చేస్తూ మరింత మందికి ఉపాధి లభించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. మెప్మా అద్వర్యం లో హసన్ పర్తి, వికాస్ నగర్ లో 2 సానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లు కొనసాగుతున్నాయని,ప్రస్తుతం మార్కెట్ లో కొనసాగుతున్న పోటీ ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ నుండి మరో యూనిట్ ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. అక్టోబర్ 22-31వరకు ఢిల్లీ లో నిర్వహించబోయే ఎగ్జిబిషన్ నకు బల్దియా నుండి దరీస్,దూప్ స్టిక్స్ ఉత్పత్తులు ఎంపిక కావడం జరిగిందని అట్టి ఉత్పత్తలను అక్కడ ప్రదర్శిస్తూ అందుబాటు లో ఉంచడం జరుగుతుందని, ఆన్లైన్ ద్వారా ఎస్.హెచ్.జీ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి సి.డి.ఎం.ఏ. ద్వారా దరీస్,దూప్ స్టిక్స్, భూమి సంవర్ధిని(కంపోస్ట్ ఎరువు తయారీకి వినియోగించే) లు ఎంపిక కావడం హర్షణీయం అని త్వరలో కేంద్ర ప్రభుత్వం స్థాయిలో ప్రత్యేక బ్రాండ్ పేరు తో మార్కెట్ లోకి విడుదల చేసే అవకాశం ఉందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ అధికారి విజయ లక్ష్మి,టీ.ఎం.సి.రమేష్,సి.ఓ.లు ప్రవీణ్,రమేష్,రజిత,సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రీన్ అండ్ ఎకో గణపతిని దర్శించుకున్న రావు పద్మ



**కాజీపేట,నేటిధాత్రి:** కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని బాపూజీనగర్ లో రంగీలా యూత్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గ్రీన్ అండ్ ఎకో ఫ్రెండ్లీ గణపతిని శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే మనల్ని ఆ భగవంతుడు కాపాడుతాడని అన్నారు. కమిటీ సభ్యులను గణపతిని తయారు చేసిన విధానంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్ గౌడ్, నవనగిరి నిర్మల, 64వ డివిజన్ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, బీజేవైఎం ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీకాంత్, రంగీల యూత్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీకర్, మనోజ్, లకన్, చంద్రశేఖర్, ఇంద రవి, కిషన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం బ్రాంచి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**సుబేదారి (హన్మకొండ జిల్లా)నేటి ధాత్రి:** శనివారం వరంగల్ యం. జి.యం. ఆవరణలో హాస్పిటల్ ప్రజా రోగ్య వైద్య ఉద్యోగుల సంఘం (ఐ ఎన్ టి యూ సి 3194) యం.జి .యం. బ్రాంచి కార్యాల యంలో జరిగిన సమావేశంలో సంఘం చైర్మన్ జి. ప్రేమలత అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిధులుగా సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ వైజ్ మెహిద్దీన్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పు ప్రసాద్ హాజరయ్యారు. యం.జి.యం. హాస్పిటల్లో పని చేస్తున్న నర్సింగ్ సిబ్బందికి అన్ని వార్డులలో రొటేషన్ డ్యూటీలు వేయాలని మరియు నర్సింగ్ సిబ్బందికి రావలసిన ట్యూషన్ ఫీజు బకాయిలు మరియు కరువు భత్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. యం.జి.యం. బ్రాంచి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచి అధ్యక్షురాలిగా జి. ప్రేమలత, ప్రధాన కార్యదర్శి గా పి .శాంతి కుమారి, కోశాధికారిగా ఎం. రాధిక, ఉపాధ్యక్షురాలిగా జి జి. మాధవి, సంయుక్త కార్యదర్శులుగా పి. చిన్నారి, టి డి. అరుణ ఎన్నికైనారు. సంఘం ముఖ్య సలహదారుగా నున్న నర్సమ్మ ఎన్నికైనారు. ఈ సమావేశం అనంతరం యం.జి.యం. హాస్పిటల్ సూపరింటెండెంట్ ను మర్యాద పూర్వకంగా కలిసి నర్సింగ్ సిబ్బంది సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, నేతి సోమేశ్వర్, శ్రీనివాస్, ప్రేమలత, శాంతి కుమారి, రాధిక, నున్న నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్

**వరంగల్ ,నేటిధాత్రి:** ప్రతి రోజు కనీసం ఒక అర్ధగంట సేపు వ్యాయామం లేదా యోగ చేసి శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొంది, దేశాన్ని దృడమైన భారతదేశం (ఫిట్ ఇండియా)గా మార్చడానికి కృషి చేయాలనీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ మరియు జిల్లా కలెక్టర్ డా. గోపిలు పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్‌ను వరంగల్ యం.పి. పసునూరి దయాకర్, కలెక్టర్ డా.గోపిలు ప్రారంభించారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7:30 గంటలకు ఖిలా వరంగల్‌లోని చింతల్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఖిలా పార్క్ కుష్ మహల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిది పసునూరి దయాకర్ మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల ఏలాంటి వ్యాధులు దరి చేరవని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర స్ఫూర్తితో దేశాభివృద్ధి కొసం యువకులు కృషి చేయాలనీ కోరారు. ర్యాలీకి ముందు దేశభక్తి ని పెంపోందించే నృత్య రూపకాలు, భాక్సింగ్, కరాటే కు సంబందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హరిసింగ్ ,నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, జిల్లా యువజన క్రీడా అధికారి ఇందిరా, వరంగల్ యం. ఆర్. ఓ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, కొడిమ్యాల శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పర్శరాములు, డా. ఆకులపెల్లి మధు, 37 మరియు 38 డివిజన్ కార్పొరేటర్స్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, వేల్పుగొండ సువర్ణ, ట్రాఫిక్ సీఐ నరేష్ కుమార్, మిల్స్ కాలనీ ఎస్ఐ లు కుమారస్వామి, సిలువరు డేవిడ్,ఎన్‌వైకె వాలెంటీర్స్ భరత్, వంశీ మరియు జిల్లా అధికార యంత్రాంగం తో పాటు ఎన్‌సీసీ వింగ్, కాకతీయ యూనివర్సిటీ ఎన్. ఎస్. ఎస్ విభాగం.,వరంగల్ నగర పాలక సంస్థ, ,యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ర్యాలీలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్

# పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించ వద్దు

**వరంగల్ ,నేటిధాత్రి:** నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ వహించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోలీస్ కమిషనర్ పిలుపునందుకోని హైదరాబాద్ యశోద ఆసుపత్రి అధ్వర్యంలో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటులో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు సైతం గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థోపెటిక్, స్త్రీ సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. ఈ శిబిరానికి హాజరయిన ప్రతి ఒక్కరికి బి.పి. షుగర్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, అవసరమయినవారికి ఇ.సి.జి, 2డిఇకో పరీక్షలను నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది మరియు వారి కుటుంబాల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి నెల రెండు, మూడువ శనివారాల్లో వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో యశోద హస్పటల్స్ అధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించబడుతాయని, ఈ అవకాశాన్ని సిబ్బంది వినియోగించుకోవాలని, ముఖ్యంగా ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురయితే తక్షణమే వైద్యులను సంప్రదించాలని, ప్రతి సిబ్బంది ఏడాదికి ఒక మారు తప్పనిసరిగా తనతో పాటు కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం అవసమని, ఈ శిబిరంలో నిర్వహించిన పరీక్షల అనంతరం వ్యాధీ తీవ్రతను బట్టి సిబ్బందికి మెరుగైన చికిత్స అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమీషనర్ తో పాటు డిసిపిలు వెంకటలక్ష్మి, పుష్పారెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు సైతం వైద్య పరీక్షలను చేయించుకున్నారు.

ఈ కార్యక్రమములో డిసిపిలు వెంకటలక్ష్మి, పుష్పా రెడ్డి, ఎసిపిలు నాగయ్య, శ్రీనివాస్, ఆర్.ఐ భాస్కర్, కెయూ ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్లు నాగూర్, భరత్, కావ్యప్రియా, అఖిల్, సురేష్ కుమార్తో పాటు పోలీస్‌ఆధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లడుతున్న వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి

# తల వంచేది లేదు..! తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com నిఖార్సయిన వార్తల నిజరూపం నేటిధాత్రి Webportal You Tube

త్వరలో..

## ఇక మన నేటిధాత్రి 24X7 యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు మండలాల వారిగా నేటిధాత్రి లో పని చేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్‌లు కావలెను.

మీ పూర్తి వివరాలతో ధరఖాస్తు ఈ క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



KATTA RAGHAVENDAR RAO
Chairman & Managing Director

# NETIDHATRI
TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad
Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సిఐటియు నాయకులు




**భూపాలపల్లి నేటి ధాత్రి:** జిల్లా కేంద్రంలో సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ చౌరస్తా వద్ద కార్మిక గర్జన పాదయాత్ర బృంద సభ్యుల అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్రప్రభుత్వం దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దుర్మాంగ్గంగా తెచ్చి నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడాన్ని నిలివివేయాలని తెలంగాణ రాష్ట్రం 73 పరిశ్రమల కార్మికుల కు కనీస వేతనాల జీవోలు విడుదల చేయాలని ,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి వెతిరేకంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి కార్మిక గర్జన పాదయాత్ర జరుగుతున్నాది. సిఐటియు రాష్ట్ర నాయకత్వం ఈ పాదయాత్రను గత మూడు రోజులుగా శాంతియుతంగా కొనసాగిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు పోలీస్ డిపార్ట్మెంట్ నుండి తీసుకున్న ప్రభుత్వం కేంద్ర మంత్రి పర్యటన ఉందనే సాకుతో రంగారెడ్డి జిల్లాలో ఆదిభట్ల ప్రాంతంలో టాటా ఏరోస్పేస్ యాజమాన్యం యొక్క ఒత్తిడికి లొంగిపోయినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ పాదయాత్రని అర్ధాంతరంగా నాయకులను అరెస్టు చేసి యాచారం పోలీస్ స్టేషన్కు తరలిం చిందాని ఇది అప్రజాస్వామిక చర్య, ఈ నిరంకుశ చర్యలను ఖండిస్తూ కార్మికవర్గం ఉద్యోగ సంఘాలు అన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఈ దమనకాండకు నిరసన తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడు సంవత్సరాల కాలంలో 73 షెడ్యుల్లు పరిశ్రమల్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచి గెజిట్లో ప్రకటించకుండా కార్మికవర్గానికి కోట్లాది రూపాయలు అన్యాయం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవాళ కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల ప్రయోజనా లకోసం పాదయాత్ర చేస్తుంటే దీన్ని అడ్డుకోవడం చాలా నిరంకుశ మైనటువంటి చర్య ఇవాళ రాష్ట్రంలో మనం చూస్తున్నాం చాలా రాజకీయ పార్టీలు పాదయాత్రలు చేస్తున్న బిజెపి నాయకులు ప్రజా సంగ్రామ యాత్ర పేరుతోటి పాదయాత్ర చేస్తున్నారు. అలాగే హుజురాబాద్ ప్రాంతంలో మళ్లీ ఉప ఎన్నికల పేరుతోటి ఆర్థికమంత్రి రోజు సభలు పెడుతున్నాడు. కానీ ఏమీ కూడా ఈ ప్రభుత్వానికి ఆటంకం కాలేదు. కానీ కార్మిక వర్గం తరపున అసంఘటిత రంగ కార్మికుల కోసం కాంట్రాక్ట్ కార్మికుల కోసం పారిశ్రామిక రంగంలో రోజు అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గం కోసం ప్రభుత్వ రంగ సంస్థల నమ్మడానికి వ్యతిరేకంగా కార్మిక చట్టాలు రద్దును నిరసిస్తూ ఇవాళ సిఐటియు నిర్వహిస్తున్న పాదయాత్ర ఈ పాలకులకు కంటగింపుగా మారటం చాలా అవివేకం అయినటువంటి చర్య అందుకని కేంద్ర బిజెపి ప్రభుత్వంతో రాష్ట్ర కెసిఆర్ ప్రభుత్వం లాలూచీపడి కార్మిక వర్గం యొక్క హక్కులను కాలరాయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మీరు అనుకుంటున్నరు ఈ రకమైన పోలీస్ చర్య తోటి అక్రమ అరెస్టులతో ఈ పాదయాత్ర ను ఆపాలని కానీ ఎట్టి పరిస్థితిలో పాద యాత్ర ఆగదు ఎన్ని ఆటంకాలొచ్చినా ఎన్ని అవరోధాలు వచ్చినా ఈ పాదయాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. అవసరమైతే అన్ని జిల్లాలో కూడా పాదయాత్రలు మొదలుపెడదాం కార్మికవర్గానికి కలుస్తాం కార్మికవర్గానికి చైతన్యం చేస్తాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద తిరుగుబాటు కి ప్రతిఘటన పోరాటాలు నిర్మించడం కోసం పునుకంటాం.. ప్రభుత్వం యొక్క దృష్ట చర్యను కార్మిక ఉద్యోగ వర్గం ఖండించాలని అని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి పాదయాత్ర కు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎలిశెట్టి రాజయ్య, రమేష్ ,రాజు, సాగర్, సమ్మయ్య, కుమార్, రవి ,హరి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుకొని అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య



**పాలకుర్తి, నేటిధాత్రి:** లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనాల జీవోల సాధనకై నిర్వహిస్తున్న కార్మిక గర్జన పాదయాత్రను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగారెడ్డి జిల్లా బాలాపూర్లో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాదయాత్రను అడ్డుకుని అరెస్టులను నిరసిస్తూ గుడివాడ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లో కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం సవరించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని అని ఈ నెల 8వ తారీఖున రంగారెడ్డి జిల్లా కొత్తూరు లో ప్రారంభమైన పాదయాత్రను ఈరోజు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ లో పాదయాత్ర చేస్తున్న బృందాన్ని అరెస్టు చేయడాన్ని సిఐటియు పాలకుర్తి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కార్మికుల వేతనాలు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమ అధిపతులు యజమానులు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ లాభాలు గడిస్తున్నారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు నెలకు 21000 వేలు చెల్లించేలా జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేశ బోయిన రాములు,షేరు సోమయ్య, మామిళ్ల నరసయ్య, దండు కృష్ణ, ఎండి మైబు, ఆర్ రాజు,ఎండి గుంశ, ఎండి అబ్బాస్, ఎండి అన్వర్,సిహెచ్ నాగన్న, యాదగిరి,బి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో టిఆర్ఎస్ కమిటీ ఎంపిక



**పర్వతగిరి, నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో టిఆర్ ఎస్ గ్రామ పార్టీ నూతన కమిటీ వేయడం జరిగింది అదేవిధంగా ముఖ్య అతిథులుగా పర్వతగిరి జడ్పిటిసి జాటోత్ సింగ్ లాల్ పర్వతగిరి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షు డు రంగు కుమార్ ఏఎంసి డైరెక్టర్ పి శాంతి రతన్రావు ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ ఏఎంసి మాజీ డైరెక్టర్ యుగం ధర్ రావు జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్ మండ ల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ టి శ్రీనివాస్ వడ్లకొండ గ్రామ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడాగాని రాజు యాదవ్ పర్వతగిరి మండల నాయకులు పాల్గొన్నారు. వడ్లకొండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షుడు పట్టాపురం వెంకట్ రాజు గౌడ్ ఉపాధ్యక్షుడు సిహెచ్ అశోక్ వడ్లకొండ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లందాస్ రంగయ్య (చిన్న) ఈ కమిటీ వేసిన తదనంతరం జడ్పిటిసి సింగ్ లాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్న మన ముఖ్యమంత్రి కెసిఆర్ అడుగుజాడలో నడుస్తున్న వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుని లా కృషి చేయాలని మాట్లాడారు అదేవిధంగా వడ్లకొండ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల స్థల వివాదాన్ని పరిష్కరించండి

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాల స్థల వివాదాన్ని అధికారులు స్పందించి పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల భాస్కర్ అన్నారు. శనివారం భాస్కర్ మాట్లాడుతూ పశు వైద్యశాల దగ్గర ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నంబర్లు 533, 534 లలో ఉన్న భూమి మోఖ మీద లేకపోవడంతో పలు అనుమానాలను రేకెత్తిస్తుంది అని అన్నారు. ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ శాఖ తక్షణమే వెనక్కి తీసుకొని, ప్రజల ఆస్తి అయిన అట్టి భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ భూమి మీద అనేక ఆరోపణలున్న నేపథ్యంలో అధికారులు వెంటనే గ్రామ పంచాయతీ, ఎమ్మెల్యే, ఈజీఎస్ నిధులతో ఆక్రమణకు గురైన భూమిని వెలికితీసి చుట్టూ ఫెన్సింగ్ వేయాలన్నారు. ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి ప్రజల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు.



# టీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధిలోని చింత గట్టు గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశానుసారం ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నద్దు నూరి యువరాజు, గ్రామ యూత్ అధ్యక్షుడుగా నాగార్జున చారి, మహిళ అధ్యక్షురాలుగా లక్ష్మి,ఎస్సి అధ్యక్షుడుగా దామెర శ్యామ్ కుమార్, బీసీ అధ్యక్షుడుగా వేణు ప్రసాద్,లు ఎన్నికయ్యారు. ఎన్నికల ఇంచార్జిలుగా, కార్పొరేటర్ దివ్య రాణి–రాజు నాయక్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి,1,65 డివిజన్ల టీఆర్ ఎస్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, భూపాల్ గౌడ్, విక్టర్ బాబు, పొగుల రమేష్, రవీందర్, స్థానిక నాయకులు, ఎరుకొండ శ్రీనివాస్, నద్దు నూరి నాగరాజు దామెర సాగర్, రాము చారి,తదితరులు పాల్గొన్నారు.

# తెరాసలోకి గూనిపర్తి గ్రామ సర్పంచ్



**కమలాపూంనేటిధాత్రి:** మండలంలోని గూనిపర్తి గ్రామ సర్పంచ్ కడారి సాంబయ్య తెరాస గూటికి చేరారు. కెసిఆర్ నాయకత్వములో పనిచేస్తూ అభివృద్ధి పనుల్లో భాగస్వాములవడానికే తెరాసలో చేరినట్లు సర్పంచ్ సాంబాయ్య తెలిపారు. ఎన్నికల్లో తెరాస అభ్యర్థి గెల్లూ శ్రీనివాస్ యాదవ్ గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని ఈ సందర్బంగా తెలిపారు. ఇంత కాలం పాటు ఈటెల రాజేందర్ కు మద్దతుగా నిలిచిన ఇద్దరు సర్పంచ్లలో ఒకరైన గూని పర్తి సర్పంచ్ శనివారం పరకాల శాసనస భ్యుడు చల్ల ధర్మారెడ్డి సమక్షంలో తెరాసలో చేరడం ఈటెలకు రాజకీయంగా గట్టి దెబ్బగా భావించవచ్చు. మండలములో ప్రజాప్రతినిధులు తోడుగా నిలవక పోవడం,ఇంత కాలం మద్దతు తెలిపిన వారూ సహితం ఒక్కొక్కరు తనను వీడి గులాబీ తీర్థం పుచ్చుకోవడం ఎన్నికల్లో ఈటెల శిబిరానికి కోలుకోలేని దెబ్బగా భావించవచ్చు.

# 47వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక



కాజీపేట, నేటిధాత్రి: 47వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా దువ్వా కనకరాజు నియమితులయ్యారు. టీఆర్ఎస్ పార్టీ నూతన డివిజన్ కమిటీల ఎన్నిక శనివారం మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ ఆధ్వర్యంలో జరిగగా దువ్వా కనకరాజును అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా దువ్వా కనకరాజును కార్పోరేటర్ సంకు నర్సింగరావుతో పాటు పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం దువ్వా కనకరాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కలుపుకొని పొతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలను తెలియచేశారు.

# దళిత బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలి



చిట్యాల, నేటిధాత్రి: రాష్ట్ర వ్యాప్తంగా దళిత ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కులాలకు చెందిన వారు జరుగుతున్న సంఘటనలపై సంఘటితంగా ఏకం కావాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య అన్నారు. ఈ రోజు జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏవైయస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ... జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాలలో దళిత బడుగు బలహీన వర్గాలు ఏకంగా లేకపోవడంతో దళితుల మధ్య అగ్రవర్ణ, భూస్వాములు పెత్తందారులు పలుకుబడిని ఉపయోగించి పెత్తనం కోసం గొడవలు సృష్టిస్తున్నారన్నారు. ఇటీవల ఆకినపెల్లి గ్రామంలో దళితుల మధ్య గొడవలు జరిగిన సంఘటనపై ఆ గ్రామానికి వెళ్లి వారితో మాట్లాడటం జరిగిందని అన్నారు. దళితుల మనో భావాలు దెబ్బతినే విధంగా ఇతరులు దళితుల మధ్య గొడవలు సృష్టించడం బాదకరం మన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భారత రాజ్యాంగం ద్వారా దళితులలో మార్పు వచ్చి చైతన్యవంతులైనారని రాబోయే రోజుల్లో గొడవలు సృష్టించే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. గతంలో లాగా ఇప్పుడు కూడా తమదే పెత్తనం నడువాలను కోవడం సిగ్గు చేటన్నారు. జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా అగ్రవర్ణ భూస్వామ్య పెత్తందారులు ఇప్పటికైనా దళితుల మధ్య గొడవలు సృష్టించడం మానుకోవాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో దళిత బహుజనులు అందరు కలిసి తగిన గుణపాఠం చెబుతారని మల్లయ్య హెచ్చరించారు. ఈ గ్రామాన్ని సందర్శించిన వారిలో టిన్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కటి రాజయ్య, సీపీఐజిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర వై ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య, బీఎస్పీటేకుమట్ల మండల అధ్యక్షుడు సంగి రవి, టీజేఎస్ మండల అధ్యక్షుడు అంబాల రమేష్, రాకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక రాష్ట్ర వైస్ చైర్మన్గా ఎన్నిక



**గీసుగొండ నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర రజక వైస్ చైర్మన్ గా గీసుగొండ మండలం ధర్మారం గ్రామస్తుడు ఉల్లెంగుళ సుకుమార్ ను నియమిస్తూ తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ నియామక పత్రం అందజేసింది రజక అభివృద్ధి కి చేస్తున్న కృషిని గుర్తించి ఈ పదవిని ఇచ్చారు పలువురి ప్రశంసలు పొందుతూ ఒకపక్క విధినిర్వహణ మరో ప్రక్క రజకుల శ్రేయస్సు కోసం పాటుపడుతూ అందరితో మమేకమై ముందుకు సాగడం అభినందనీయం అని అన్నారు . ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ తన నియామకానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతూ రజక అభివృద్ధి కి తనదైన శైలిలో పాటుపడతానని చెప్పారు.

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న నాయకులు



**చెన్నారావుపేట– నేటిధాత్రి:** దొరల గుండెల్లో నిప్పులు చిమ్మిన వీరనారి చాకలి ఐలమ్మ 36వ వర్ధంతి వేడుకలను ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎం సిపిఐయు పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంజాన్, స్వప్న, సరిత, కళ, పుష్పా, బన్నీ సాంబయ్య సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్లోలో తెరాస ప్రభుత్వానికి ప్రజలేబుద్ధి చెప్తారు



**రాజన్న సిరిసిల్ల, నేటిదాత్రి:** ఇల్లంత కుంట మండలంలో వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకుపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాను కవ్వం పల్లి సత్యనారాయణ సూచనల మేరకు ఈరోజు దళిత గిరిజన ఆత్మగౌరవ సభ దాచారం మేళ్లచెరువు సిరికొండ గ్రామాలలో గడపగడప కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగడం. వివరించడం జరిగినది ప్రతి దళిత కుటుంబం గడపగడపకు వెళ్లి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు వివరించడం జరిగింది ఏ ఒక్క గ్రామంలో కూడా మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి ఎంత వరకు లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదు ఎస్సీ కార్పొరేషన్ లోన్లు చదువుకున్న పిల్లలకు నిరుద్యోగ భృతి ఎస్సీ కార్పొరేషన్ లోన్ లు గాని ఏది కూడా అందడం లేదని ప్రజలు అన్నారు వచ్చే ఎలక్షన్లలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని కర్రు కాల్చి వాత పెడతామని ప్రజలందరూ ఏక తాటిపై నిలబడి తప్పకుండా ఈ ప్రభుత్వానికి చమరగీతం పాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుల వెంకటి మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జమాల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ వల్లెపు రజినీకాంత్ అక్కెనపల్లి సురేష్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జుట్టు నగేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు బడుగు లింగం గ్రామ శాఖ అధ్యక్షులు నరసింగం ముజాఫర్ తిరుపతి బాల్ లింగం న్యాత బాబు మల్లయ్య ఆదిరెడ్డి అనిల్ నరసయ్య రాజయ్య దేవేందర్ శీను తిరుపతి లింగం మల్లేశం భూమయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# దళితుల అభ్యున్నతే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం



జమ్మికుంట, నేటిధాత్రి : రాష్ట్రంలోని దళితుల ఆర్థిక అభ్యున్నతి సాధించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని జమ్మికుంట మండల ఇంచార్జ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన దళితబంధుకు ఎంపికైన లబ్ధిదారుడు రాచపల్లి శంకర్కు కేటాయించిన కారును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, అట్టడుగున ఉన్న వారికి అత్యున్నత ఆసరా తెలంగాణ దళితబంధు పథకం అన్నారు. అరకొర సహాయాలతో దళితుల పురోగతి సాధ్యం కాదని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు ఇది నిదర్శనం అని చెప్పారు. ఇది తెలంగాణ చరిత్రను తిరగరాసే పథకం అవుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పది లక్షల రూపాయల ఆర్థిక సాయమే కాదు. ప్రభుత్వ కాంట్రాక్టులు, వ్యాపార లైసెన్సుల్లోనూ దళితులకు కోటా ఇవ్వడం దేశ చరిత్రలోనే ప్రథమం కావడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఈ సామాజిక న్యాయ విప్లవం మునుముం దుకే సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మ న్ వాసుదేవరెడ్డి, జడ్పీటీసీ శ్రీరాం శ్యామ్, తెరాస సోష ల్ మీడియా కన్వీనర్ సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ఘనంగా పూజలు



**కరిమాబాద్, నేటిధాత్రి :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వరంగల్ నగర ప్రజలు భక్తి శ్రద్ధలతో గణనాథునికి పూజలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పులో పలు ప్రాంతాలలో గణపతి మండపాలలో గణపతి విగ్రహాలను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. కరీమాబాద్ రామస్వామి గుడి వద్ద శ్రీనవ చైతన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాధుని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించరు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కొడకండ్ల, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం కొడకండ్ల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం, నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణలో గ్రామ గ్రామాన సాగిందని, రజాకార్ల అరాచకాలతో ఆగ్రహించిన ఎందరో త్యాగధనుల వీరోచిత పోరాటాల తో బానిస సంకెళ్లు తెంచుకొని ఆంధ్ర మహాసభ నడిపిన గుతుపల సంఘం ఉద్యమంలో పోరాడిన వారిలో అగ్రగణ్యురాలు చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులతో పాటు నాయకులు సుంకర నేని కోటి, మసురం రవీందర్, దేశగాని నాగరాజు గౌడ్,ఆసిఫ్,శన్నా, అప్జల్,మనోహర్,వెంకన్న, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల సూర్యాపేట బస్సు పునరుద్ధరణ




**కొడకండ్ల, నేటిధాత్రి:** కొడకండ్ల నుండి సూర్యాపేట కు వెళ్లే సూర్యాపేట డిపో బస్సు ను పునరుద్ధరించినట్లు బస్సు డ్రైవర్ పరమేశ్వర్ తెలిపారు. లాక్ డౌన్ కారణంగా నిలిచిపోయిన బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కొడకండ్ల నుండి ప్రతిరోజు మూడు ట్రిప్పులు ఉదయం 8:30,మధ్యాహ్నం 12:30, సాయంత్రం 4:30 కు కొడకండ్ల నుండి బయలుదేరు తుందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సంస్థ బలోపే తానికి తోడ్పడాలని ఆయన కోరారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

